తెలంగాణా స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
10 డిసెంబర్ 2024
పేజీలు : 08



## ప్రకృతి బందీఖానా..
# కీసర ఠాణా
### ఆహ్లాదం పంచుతూ.. పచ్చదనం పెంచుతూ..!

- సీఐ వెంకటయ్య చొరవతో సుందరంగా.. కోవెలలా..
- పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆకట్టుకుంటున్న మొక్కలు



**కీసర, డిసెంబర్ 9 (జనంసాక్షి) :**
'పోలీస్ ఉద్యోగం నాకు దైవం లాంటిది. పోలీస్ స్టేషన్ నాకు కోవెల లాంటిది' అని ఓ తెలుగు చిత్రంలో పోలీస్ అధికారి అన్న ఆయనకు సరిగ్గా సరిపోతుంది. ఉద్యోగమే కాదు.. మనమున్న ప్రదేశాన్ని సైతం ప్రేమించాలనే తత్వాన్ని మొక్కల ద్వారా పెంపొందిస్తున్నారు. స్టేషన్ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్ది ఆహ్లోదకర వాతావరణాన్ని పంచుతున్నారు. గార్డెన్ ఏర్పాటు చేసి, వివిధ రకాల మొక్కలుగా పెంచడం, అడుగు పెట్టగానే ఆప్యాయంగా పలకరించినట్టుగా అక్కడి వాతావరణం ఏర్పాటు చేయడం కీసరను పోలీస్ స్టేషన్ ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

**వేసవికాలంలో ప్రత్యేక దృష్టి**

ప్రతి పోలీసు ఎంత పని ఒత్తిడిలో ఉన్నా మొక్కలను సంరక్షించడంలో బాధ్యత వహించడం అభినందించదగినదే. కీసర పోలీస్ స్టేషన్‌లో పెట్టిన మొక్కలను సంరక్షించడంలో ఇంతకు పూర్వం ఇక్కడ పనిచేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ప్రస్తుతం ఉన్న కీసర సిఐ ఎరుకొండ వెంకటయ్య ప్రతిరోజు మొక్కలను ప్రత్యేకంగా పరిశీలిస్తూ, ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ సిబ్బందితో వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.


**నాటి ప్రతి మొక్కకూ సంరక్షణ**

స్టేషన్ ఆవరణలో మొక్కల సంరక్షణ నిర్వహణ బాధ్యతలను సిబ్బంది చూసుకుంటున్నారని, నాటిన ప్రతి మొక్కను తనతో పాటు ఎస్ఐలు, సిబ్బంది పరిరక్షిస్తూ ఉన్నారని సీఐ వెంకటయ్య తెలిపారు. పలు రకాల పనులపై పోలీస్ స్టేషన్‌కి వచ్చేవారు కాసేపు కూర్చోవడానికి వీలుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో గార్డెన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గార్డెన్‌లో కూర్చొని ఆహ్లాదాన్ని ఆస్వాదించేందుకు వీలుగానూ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం విశేషం.

అందరి కృషితోనే పచ్చదనం : ఏరుకొండ వెంకటయ్య, సీఐ, కీసర పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి కృషితో మొక్కలు కాపాడబడుతున్నాయి. స్టేషన్‌లో మొక్కలు నాటడంతో నేడు పచ్చని అందాలు దర్శనమిస్తున్నాయి. వచ్చిపోయే వారికి ఆహ్లోదాన్ని పంచుతున్నాయి. సాయంత్రం వేళలో మొక్కల మధ్య కూర్చుంటే మనసు ప్రశాంతంగా మారుతుంది. మా సిబ్బంది ప్రతిరోజూ హెూంగార్డులు మొక్కలకు నీటిని పట్టి సంరక్షిస్తున్నారు.

## పట్టాలిచ్చారు..
# పొజిషన్ మరిచారు

- మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చి సంవత్సరకాలం..
- ఇప్పటికీ కేటాయించని ఇళ్ల స్థలాలు..ఆందోళనలో లబ్ధిదారులు
- బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ



2

## కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక
# విధానాలను ఖండించండి

- ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం
- ఉచిత విద్య, వైద్య సౌకర్యం కల్పించాలి

2



# పట్టాలిచ్చారు-పొజిషన్ మరిచారు

- మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలకు పట్టాలిచ్చి సంవత్సరకాలం..
- ఇప్పటికీ కేటాయించని ఇళ్ల స్థలాలు..ఆందోళనలో లబ్ధిదారులు
- బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ



**తలకొండపల్లి డిసెంబర్09(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో 6,7 సర్వే నెంబర్ గల భూమిలో 1998, 99, 2000 సంవత్సరాములో అర్హులైన గ్రామ ప్రజలకు పాట్ల పట్టాలు గత ప్రభుత్వం పంపిణీ చేసింది.సంవత్సరాలు గడిచిన గత ప్రభుత్వాలు పేదలకు పొజిషన్ చూపకపోవడంతో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించి 2023,లో పాత పట్టాలను రద్దుచేసి నూతన పట్టలు అందజేశారు.రెండో విడత ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసి సంవత్సర కాలం గడుస్తున్న ఇంతవరకు స్థలాలు చూపించలేదు. స్థలాల కేటాయింపులో తీవ్ర జాప్యం చేస్తుండడంతో లబ్ధిదారుల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయని,వెంటనే ప్రభుత్వం,అధికారులు స్పందించి లబ్ధిదారులకు కేటాయించిన నెంబర్ల వారిగా పొజిషన్ కేటాయించాలని లబ్ధిదారులతో కలిసి బిజెపి నాయకులు మండల రెవెన్యూ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను కేటాయించకపోవడం శోషనీయమన్నారు.15 రోజులలో సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి పట్టాదారులకు న్యాయం చేయాలని, లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు, ధర్నాలు, రాస్తోరోకలు, ప్రభుత్వం కార్యాలయాల ముట్టడి చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో భాజాపా మండల అధ్యక్షులు తిర్మణి రవిగౌడ్, జిల్లా నాయకులు శానామాని పాండు,బక్కి కుమార్,నీలకంఠ పాండు,పద్మ అనిల్, శాంతకుమారి, యాదయ్య, హరికాంత్, దుగ్గపురం కుమార్, పోతుగంటి మహేష్, పద్మ వెంకటేష్, కటికల శ్రీశైలం, నాయిని కుమార్ గౌడ్, తుమ్మ శ్రీను, బొల్లా శ్రీను,నూకం మహేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారు

- సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు అభిషేక్ రెడ్డి



**యాచారం, డిసెంబర్ 9 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మస్కు నరసింహ, బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసే ఒకరికొకరు కేకులు పంచుకున్నారు. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని ప్రజల సంక్షేమానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడానికి సిద్ధంగా ఉందన్నారు ఏడాది పాలనలో ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనం అన్నారు కార్యక్రమంలో

కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంకాల దాస్ ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ సభ్యులు మస్కు నర్సింహా గులాబ్ అక్బర్ యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలమాని రామకృష్ణ యాచారం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయ ప్రకాష్ తెలంగాణ ప్రదేశ్ కమిటీ యాచారం మండలం సేవాదళ్ అధ్యక్షులు పూజారి రాకేష్ కుమార్ మాజీ వైస్ ఎంపీపీ దెంది రామిరెడ్డి మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారం వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ గుండ్లపల్లి మురళి అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ నాయకుడు



**దోమ డిసెంబర్ 9(జనం సాక్షి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో. పరిగి శ్యాసన సభ్యులు టీ రామ్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నవంబర్ 28 తేది రోజున గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రములో. విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమానికి గ్రామ కాంగ్రెస్ నాయకుల తో కలిసివేళ్ళగా అంగన్వాడి టీచర్ల అభ్యర్థన మేరకు మోత్కూరు గ్రామంలోని (అంగన్వాడి కేంద్రాల్లో ) చిన్నారి బాలబాలికలకు కూర్చోవడానికి కుర్చీలు కావాలని అడిగిన వేను వెంటనే స్పందించి రెండు అంగన్వాడీ కేంద్రాలకు సరిపడా కుర్చీలు ఏర్పాటు చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి హామీ ఇచ్చినారు. తదు అనుగుణంగా.. ఈ రోజు.. డిసెంబర్ 9 వ తేది సోనియా గాంధి జన్మదినాన్ని పురస్కరించుకొనీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి విజయ కుమార్ రెడ్డి మరియు మండల, గ్రామ ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో మురళీధ రెడ్డి అంగ న్వాడి కేంద్రాలలో కుర్చీల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు యాదవ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్. శాంత కుమార్, మురళీధర్ రెడ్డి, మండల యు వజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు.. ఆనంద్,యాదయ్య సాగర్,షబ్బీర్, గోపాల్,కైసర్, చక్రదర్ రెడ్డి పాల్గొన్నారు.

## యువత రాజకీయ లక్షణాలను పెంచుకోవాలి : సీఐ పవన్ కుమార్‌రెడ్డి



**మొయినాబాద్, (జనంసాక్షి):** యువత రాజకీయ లక్షణాలను పెంపొందించుకుంట్ జీవితంలో స్థిరమైన రాజకీయం చేయడానికి అవకాశం ఉంటుందని సీఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు. మొయినాబాద్ యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా నిర్దుల విఘ్నేష్ రెడ్డి సిఐ పవన్ కుమార్ రెడ్డి,సీ,ఎస్ఐ ముజాపర్ ఆలి నీ కలిసి సన్మానం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడం అభినందనీయం చెప్పారు.రాజకీయాల్లో ఓపిక చాలా అవసరమని అన్నారు.రాజకీయాల్లో అందరినీ కలుపుకొని పోవడం వలన భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. ప్రజా సేవకు అంకిత భావం తో పని చేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని చెప్పారు.చిన్న వయస్సులో రాజకీయాల్లోకి రావడం మంచి పరిణామం అని పేర్కొన్నారు.ఆయనతో పాటు నిర్దుల మహేందర్ రెడ్డి,నిర్దుల జ్ఞానేశ్వర్ రెడ్డి అన్నారు.

## కేంద్ర బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించండి

**హయత్ నగర్, డిసెంబర్ 9 (జనం సాక్షి) :**
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ హయత్ నగర్ సర్కిల్ మహా సభలు మనసురాబాద్, జడ్జెస్ కాలనీ, శివాజీ పార్క్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కడిగల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, చంద్రమోహను లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం అయ్యింది అని అన్నారు. పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజలను, కష్టజీవులను విడదీసి ప్రజలను కొల్లగొడుతున్నదని అన్నారు. బిజెపి మతత్వ విధానాలను విడనాడాలని కోరారు. డీజిల్, పెట్రోల్ ధరలు అంతర్జాతీయ మార్కెట్లో తగ్గితే దేశంలో మాత్రం యధావిధిగా కొనసాగుతున్నాయని పరోక్షంగా నిత్యవసర ధరలు పెరగడంలో ఇవి ముఖ్య భూమిక పోషిస్తుందని అన్నారు. కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రజలను దోపిడీ చేస్తూ, పెద్దలకు రాయితీలు కలిపిస్తుందని అన్నారు. పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఉచిత విద్య, వైద్య సౌకర్యం, రేషన్ కార్డుల ను ఇవ్వాలని మహా సభలో తీర్మానించడం జరిగింది. ఈ మహా సభలకు దాదాపు 50 మంది ప్రతినిధులు హాజరైనారు.

**హయత్ నగర్ సర్కిల్ సిపిఎం కార్యదర్శిగా కీసరి నర్సిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక**

సర్కిల్ మహాసభ లో 9 మందితో నూతన కమిటీ ఎన్నికైనది. నూతన కార్యదర్శగా కీసరి నర్సిరెడ్డి, కమిటీ సభ్యులుగా సిహెచ్ కృష్ణయ్య, సిహెచ్ మల్లేశం, బూరెల్లి భాస్కర్, తిరుమల సంధ్య, కొత్త గణేష్ గౌడ్, దోనూరు కృష్ణారెడ్డి, జక్కిడి అనిల్ రెడ్డి, భీమనపల్లి కనకయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆర్టీసీ బస్ డ్రైవర్‌ను తిట్టి, విధులకు అటంకం, బస్ ధ్వంసం



**హయత్ నగర్, డిసెంబర్ 9 (జనం సాక్షి) :**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 09:15 నిమిషాల సమయంలో హయత్ నగర్ డిపో-2కి చెందిన ఆర్టీసీ బస్సు ఎపి29జెడ్5462 ను బాచారం నుండి అఫ్జల్ గంజ్ రూట్, హయత్ నగర్ బస్టాండ్ దగ్గర నితీష్ రెడ్డి అనే వ్యక్తి వచ్చి డ్రైవర్‌తో గొడవ పడి, కర్రతో బస్సు ముందు అద్దంను ధ్వంసం చేశాడు. డ్రైవర్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

### లోక్ అదాలత్‌లో ట్రాఫిక్ పెండింగ్ కేసులు

# సత్వర పరిష్కారం చేసుకోవాలి



**చేవెళ్ల, డిసెంబర్ 09 (జనంసాక్షి) :**
లోక్ అదాలత్ లో ట్రాఫిక్ పెండింగ్ కేసులు సత్వర పరిష్కారం చేసుకోవాలని రిటైర్డ్ జడ్జి సాంబశివుడు తెలిపారు. చేవెళ్ల కోర్ట్ లో నిర్వహిస్తున్న లోక్ అదాలత్ కార్యక్రమానికి రాజేంద్ర నగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపి ఏ బాలాజీ, చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యస్ వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లోక్ అదాలత్ లో ట్రాఫిక్ పెండింగ్ కేసులను ఈ నెల 09 తేది నుండి 14 వరకు లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ 66 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. జరిమానాల ద్వారా రూ.1 లక్ష 34 వేలు వచ్చాయన్నారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ మాట్లాడుతూ...డ్రంక్ అండ్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి బాధితులకు మద్యం సేవించి నడపడం వల్ల జరిగే ప్రమాదాలు దాని వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వారికి వివరించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీల్లో క్రీడాకారులు ముందుండాలి

**మర్పల్లి డిసెంబర్ 9 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 క్రీడా పోటీల్లో ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రాజమల్లయ్య సోమవారం తెలిపారు. ఈ మంగళవారం నుండి గురువారం వరకు 3 రోజులపాటు నిర్వహించబడుతుందని, ఈ క్రీడల్లో కబడ్డీ, కొక్కో, వాలీబాల్, రన్నింగ్, నిర్వహిస్తామని, అర్హత కలిగిన వారు జూనియర్ గా 18 సంవత్సరాల లోపు, సీనియర్ ఆటగాడిగా 18 నుండి 35 సంవత్సరాల వరకు వయసు గలవారు ఉండాలని అన్నారు. క్రీడలపై ఆసక్తి కలిగి ఉన్నవారు మర్పల్లి మండల కేంద్రంలో ఉన్న ఆశ్రమ పాఠశాల నేడు (మంగళవారం) 9 గంటల నుండి ఆధార్ కార్డు బోనోఫైడ్ తో వచ్చి ఆన్లైన్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి**

**మహేశ్వరం, (జనంసాక్షి) :** నియోజకవర్గం లిరామకృష్ణాపురం డివిజన్ వాసవి కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లిబంధం దామోదర్‌లి జనరల్ సెక్రటరీ వూటూరి రామ్ కిషన్, టి.శుభకర్ రావు,. పివివీ మనోహ ర్రావు, డి. కృష్ణమూర్తి, జి బాలయ్య, లింగస్వామి గౌడ్, ఎస్. బ్రహ్మానందం, నాగమణి, హైమవతి పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియమ్మ

◆ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్



**కేశంపేట్ , డిసెంబర్ 9 (జనంసాక్షి) :** అరవై ఏండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియమ్మ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ అన్నారు. మండల కేంద్రంలో ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీ 78 వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ. కోట్లాదిమంది తెలంగాణ ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నాయకురాలు సోనియమ్మ అని కొనియాడారు . సోనియా గాంధీ ఆదేశాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, భాస్కర్ గౌడ్, నాయకులు బీస కరుణాకర్ రెడ్డి , యెన్నం శ్రీధర్ రెడ్డి , వై. గిరి యాదవ్ , కోడూరు రాములు, తైద పర్వతాలు, యస్. రూప్లా నాయక్ , బీజారం అంజయ్య , రావుల పెంటయ్య, ఇబ్రహీం, తుమ్మల గోపాల్, అనసూయమ్మ, దిద్దెల లక్ష్మయ్య , బండెల రాజేందర్ రెడ్డి, కొట్టం నరేందర్ రెడ్డి , వి. కిషన్ నాయక్, త్రిప్పిశెట్టి సుదర్శన్ , తలసాని పవన్ కుమార్ రెడ్డి , గుండె గళ్ళ అంజయ్య , ఎదిరే నాగేశ్వర్ , అయిలాపురం హరీశ్వర్ రెడ్డి, కావలి శంకర్ , కద్తాల శ్రీధర్ , ఆమేర్, నరసింహారెడ్డి, భాస్కర్, పాండు, లాలమోని చంద్రయ్య, సురేష్, బాలాజీ, అఖిల్, జంగయ్య, భీమయ్య, సాయిలు, నరసింహ, శ్రీకాంత్, సోప్పరి జంగయ్య, మధు, ఉస్మాన్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీశైలం, పాల్గొన్నారు.

# దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు ఎంతగానో దోహదంచేస్తాయి

◆ చిన్న తుండ్ల వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఘనంగా సామూహిక వ్రతాలు
◆ హాజరైన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి
◆ కన్నుల పండుగగా కనువిందుగా వ్రతాలు చేసిన భక్తులు



**యాచారం, డిసెంబర్ 9 (జనంసాక్షి):** దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనకు ఎంతగానో దోహదం చేస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్నతుండ్ల గ్రామంలో లోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద సామూహిక వ్రతాల కార్యక్రమం ఎం ఆర్ ఆర్ ట్రస్టు, శ్యామల రమాదేవి, ట్రస్టు నిర్వాహకులు సిరి వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గ్రామంలోని ప్రజలందరూ పెద్ద ఎత్తున సామూహిక వ్రతాల కార్యక్రమంలో భాగస్వాములైనారు. కుల మతాల కచ్చితంగా అందరు సమిష్టిగా సామూహిక వ్రతాల కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ వేణుగోపాల స్వామి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆయన భగవంతుని వేడుకున్నారు. కార్యక్రమంలో యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి మైపాల్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్, మంకాల దాసు, గ్రామ మాజీ ఎంపీటీసీ కొన్నింటి భారతమ్మ ఈశ్వర్, గ్రామ నాయకులు కంకర్ల కిష్టయ్య, రాజయ్య గౌడ్, ఎదుటి విజయ్ కుమార్, గుదే రమేష్ , ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

◆ మండల కాంగ్రెస్ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి



**తలకొండపల్లి డిసెంబర్09(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీనేనని అన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా,అజీమ్, శ్యాంసుందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, డిసిసి జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రమేష్,మైనార్టీ సెల్ అధ్యక్షులు అరీఫ్,నాయకులు చెన్నకేశవులు, జనార్దన్ రెడ్డి,డేవిడ్,రాములు,మాజీ సర్పంచులు శ్రీశైలం,రమేష్ యాదవ్, రాంపూర్ చిన్న హరి మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి,శ్రవణ్ కుమార్ రెడ్డి, అనిల్,కరుణాకర్,శివాజీ,శంకర్,రాజేందర్,వెంకటేష్,ప్రవీణ్‌రెడ్డి,సురేష్,కాకి శివ,మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయ వజ్రోత్సవాలకు ముఖ్యమంత్రికి ఆహ్వానం

◆ ఉపకులపతి అల్దాస్ జానయ్య



**రాజేంద్రనగర్,డిసెంబర్9(జనంసాక్షి):** డిసెంబర్ 20,21 తేదీల్లో జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయ వజ్రోత్సవాలకు హాజరు కావాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఆహ్వానించారు. సోమవారం రాష్ట్ర శాసనసభ లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాలకు హాజరు కావడంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు.అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ని, అనేకమంది మంత్రులని, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, రైతు, వ్యవసాయ సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలను కూడా ఆహ్వానించారు.

# మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షునికి సన్మానం



**కుల్కచర్ల, డిసెంబర్ 9 (జనంసాక్షి):** మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షునిగా పీరంపల్లి గ్రామానికి చెందిన చింతకాయల జంగయ్య ముదిరాజ్ ఎంపిక కావడంతో సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొల సని భీంరెడ్డి, సహకార సంఘం చైర్మన్ కనకం మొగులయ్య, మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ..తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్, నాయకులు అంజీలయ్య గౌడ్, జలీల్, సోషల్ మీడియా నాయకులు కొమ్ము శ్రీనివాస్, భరత్ రెడ్డి, పి బాబు, ఎన్ మొగులయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### బొంరాస్ పేట మండలంలో మొదలుకానున్న

# పంచాయతీ ఎన్నికల సమరం

◆ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారిగా పోలింగ్ బూతుల జాబితా ప్రదర్శన ◆ గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి
◆ సిఎం ఇలాకాలో అన్ని స్థానాలు కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ సిద్ధం





**బొంరాస్ పేట,డిసెంబర్ 9(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైన నేపథ్యంలో బొంరాస్ పేట మండలంలో అధికారులు పంచాయతీ ఎన్నికలకు తగ్గట్లుగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా 50 గ్రామపంచాయతీల్లో వార్డుల వారి గా పోలింగ్ బూత్‌ల వివరాలను నోటీ సు బోర్డుపై ప్రదర్శించారు. పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గ్రామాల్లో ఆశావాహులు పోటీపడేందుకు సిద్ధమవుతున్నారు.గత సర్పంచ్ ఎన్నికల్లో మండల పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఎక్కు వ సర్పంచ్, వార్డు, స్థానాలు కైవ సం చేసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పగ్గాలు చేపట్టడంతో సీఎం సొంత నియోజకవర్గం పరిధిలో బొంరాస్ పేట మండలం ఉండ డంతో కాంగ్రెస్ పార్టీ నుండి ఎక్కువ సర్పంచు,వార్డు స్థానాలు కైవసం చేసుకునేందుకు గట్టి ప్రయత్నాలు మొదలయ్యాయి. గత ఫిబ్రవరి నుండి గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది.

# సోనియాతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు మూడు చింతలపల్లి మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపున్నారు. కోట్లాది ప్రజల స్వరాష్ట్ర కలసాకారం చేసిన సోనియమ్మ తెలంగాణ రాష్ట్ర నాలుగున్నర కోట్ల ప్రజల గుండెల్లో నిలుస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోనె మహేందర్ రెడ్డి, మండల వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, అనంత రెడ్డి, బండి జగనాథం, జైపాల్ రెడ్డి, వెణుగోపాల్ రావు, దోస కాయల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నల్ల ప్రభకర్ రెడ్డి, జెర్రిపోతుల నర్సింహ్నాలు, మర్యల వీరేశం గుప్త, క్రీష్ణ బాలరాం రెడ్డి, బి వెంకటేష్, బాల్ నర్సింహ, పుర్రెలి నర్సిరెడ్డి, విష్ణు గౌడ్, వంగ లక్ష్మారెడ్డి, రామిడి శశిధర్ రెడ్డి, కీసరి బానుచందర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ లు పాల్గొన్నారు.

# సర్పంచుల చలో అసెంబ్లీనీ అడ్డుకున్న పోలీసులు

- **పెండింగ్ బిల్లులు చెల్లించాకే ఎన్నికలకు వెళ్ళాలి : మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి**

**దోమ డిసెంబర్ 9(జనం సాక్షి)**
సర్పంచుల పెండింగ్ బిల్లులకోసం సోమవారం చలో అసెంబ్లీ వెళ్తున్న సర్పంచులను అడ్డుకోవడం దారుణం అని మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి అన్నారు. సర్పంచులు గ్రామాల అభివృద్ధికి వెచ్చించిన నిధులను చెల్లించాకే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వాన్ని కోరారు. అనేక మంది మాజీ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి వివిధ పనులకు ఖర్చు చేసిన నిధులను వాయిదాల ప్రకారం అయినా చెల్లించాలని హై కోర్ట్ స్పష్టం చేసిన కూడా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. బడా కాంట్రాక్టర్ లకు కమిషన్ ల మీద వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లెస్తున్న ప్రభుత్వం రాష్ట్రంలో పన్నెండు వేలకు పైగా ఉన్న సర్పంచులకు దాదాపుగా పదిహేను వందల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించడంలో ఎందుకంత నిర్లక్ష్యం అని రాజిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు సీఎం రేవంత్ రెడ్డి సర్పంచులను కడుపులో పెట్టి చూసుకుంటాం అన్నాడు. ఇప్పుడు అర్థం కాకా ఆందోళన బాట పట్టాల్సి వస్తుందనీ రాజిరెడ్డి అన్నారు.



## ప్రమాదంలో తెలంగాణ ఆస్తిత్వం

తెలంగాణ తల్లి చేతిలో రాష్ట్ర సముస్కృతికి చిహ్నంగా ఉన్న బతుకమ్మను తొలగించడం సర్వమతాల సహాజీవనానికి గుర్తుగా ఉన్నా కాకతీయ తోరణం సామరస్యానికి ప్రతీకగా ఉన్న చార్మినార్ పాల పిట్టా జమ్మి చెట్టు లాంటివి తొలగించడం చూస్తే తెలంగాణ ప్రమాదంలో పడబోతుతుందేమో అని కవులు సాహిత్య వేత్తలు మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంలో కళ లేదాన్నారు.

# ఎఫ్ఓసి కార్మికునికి షార్ట్ సర్క్యూట్



**శంషాబాద్, డిసెంబర్ 9 (జనంసాక్షి) :** ఎఫ్ఓసి విద్యుత్ కార్మికుడు మరమ్మత్తుల నిమిత్తం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో స్తంభం పై ఎక్కి విద్యుత్ మరమ్మత్తులు చేసే క్రమంలో 11కేవి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తగలగడంతో గౌస్ పాషా అనే ఎఫ్ఓసి కార్మికుడు స్తంభం పైనుంచి కింద పడి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గమనించిన తోటి కార్మికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ఎఫ్ఓసి కార్మికులు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శంషాబాద్ విద్యుత్ సబ్స్టేషన్ ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. యూనియన్ సంబంధించిన నాయకులు మాట్లాడుతూ 11 కెవి విద్యుత్ తగిలి 24 గంటలు గడుస్తున్న ఇప్పటివరకు ఉన్నత అధికారులు ప్రమాదానికి గురైన ఎఫ్ఓసి కార్మికుడు గౌస్ పాషాన్ని చూసే పరిస్థితి లేదన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి విద్యుత్ శాఖలో గత 30 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తమని విద్యుత్ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. విద్యుత్ కార్మికునికి సరైన న్యాయం జరగాలి. బాధితునికి ప్రభుత్వం అండగా ఉండి సరైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ ఓ సి విద్యుత్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి. కార్మికులకు సంబంధించిన హెల్త్ కార్డులను అందజేయాలని కోరారు. ఎఫ్ఓసి ఎమర్జెన్సీ కార్మికులు ప్రమాదాలకు గురవుతే వారికోసం ప్రత్యేకంగా ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు.



## బొంరాస్ పేటలో ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

**బొంరాస్ పేట,డిసెంబర్ 9 (జనం సాక్షి):** మండల కేంద్రంలో సోమవారం జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు జయ కృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, రాములు, క్రిష్టప్ప, భీమయ్య గౌడ్ ,నర్సింలు, ఇబ్రహీం పాల్గొన్నారు.




## ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు

**మల్కాజిగిరి,డిసెంబర్9(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం కొత్తగా నియమింపబడిన యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ నాయకులు బీకే శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, బాబు, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్,వినోద్ యాదవ్, వైనాలా ప్రవీణ్,ఉమేష్ సింగ్, సానాది శంకర్,సయ్యద్ మబ్బు,ఫరీద్, ఫారూఖ్,ప్రభ,రోజా రమణి, శారదా, సిరిగిరి రాజు,కుమార్, పిట్టల నాగరాజు, రామచందర్, చెన్నారెడ్డి, శ్రీరామ్, ఇస్తారి, బాలరాజు యాదవ్, ఆగమయ్య, కుట్టి శీను, ఆశ, సత్యమూర్తి,బ్రమయ్య, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి సీఎం కప్ ఆటల పోటీలు : ఎంపీడీవో వెంకన్ గౌడ్

**బొంరాస్ పేట, డిసెంబర్ 9 (జనం సాక్షి):** బొంరాస్పేట మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో యువత, విద్యార్థులకు రేపటి నుండి 3 రోజులపాటు సీఎం కప్ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకన్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10న మంగళవారం మొదటి రోజు ఖోఖో, కబడ్డి, 11న బుధవారం 2వ రోజు వాలీబాల్, అథ్లెటిక్స్ ,యోగ,ఈనెల 12న గురువారం మిగిలిపోయిన ఆటల పోటీలను నిర్వహించి ముగింపు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గ్రామ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించండి



**మర్పల్లి డిసెంబర్ 9 (జనంసాక్షి) :** గ్రామ పంచాయితీ కార్యదర్శుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని టిపిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవిశెట్టి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సూపర్డెంట్ కృష్ణారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రవి శెట్టి టీపీఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, పంచాయతీ కార్యదర్శులు మాధవరెడ్డి, శ్రీశైలం, గోపాల్, మహేష్, చంద్రశేఖర్, ప్రేమ్ కుమార్, అశోక్ కుమార్, అర్చన, అనిత, స్వరూప, తదితర కార్యదర్శులు పాల్గొన్నారు

## రైతుల నుండి భూసేకరణ అంగీకార పత్రాల స్వీకరణ:తహశీల్దార్

**బొంరాస్ పేట, డిసెంబర్ 9 (జనం సాక్షి):** దుద్యాల మండలం హకీంపేట సమీపంలో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ కారిడాల్ భూసేకరణలో భాగంగా సోమవారం హాకింపేట్ గ్రామానికి చెందిన 45 మంది రైతుల నుండి 252 సర్వే నెంబరు అసైన్డ్ భూమి 80.23 ఎకరాల భూసేకరణ కోసం రైతుల నుండి అంగీకార పత్రాలు తీసుకోవడం జరిగిందని తహసిల్దార్ కిషన్ నాయక్ తెలిపారు.

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ అధినేత, సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని నిజాంపేట్, బాచుపల్లి, గాజులరామారం చౌరస్తా, జగద్గిరిగుట్ట తదితర ప్రాంతాలలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కే ఎం ప్రతాప్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గాజులరామారం చౌరస్తాలో అంజలి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కొలను హనుమంత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ పాత్రను ప్రజలు ఎన్నటికీ మర్చిపోరన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జేమ్స్, లాయక్, పండరి రావు, సంతోష్ , శ్రీధర్ రెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్



**అల్వాల్ డిసెంబర్ 9(జనం సాక్షి):** వెంకటాపురం డివిజన్ పరిధిలో సుభాష్‌నగర్ లో రూ. 18 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు పనులను కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. అభివృద్ధి పనులను వేగం గా పూర్తి చేసి ప్రజల అవసరాలను తీర్చేందుకు కృషి చేయాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డీఈ ప్రశాంతి, ఏఈ అరుణ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, మోసిన్, ఆనంద్ రావు, విజయ్ శేఖర్, రాజు, జాందర్, తాజ్ భాయి, జనార్ధన్, రామ పాల్గొన్నారు.

## టీఎస్ సిపి ఎస్ఈయు మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**కొడంగల్ ,డిసెంబర్ 09( జనం సాక్షి):** పాత పెన్షన్ సాధన కోసం వికారాబాద్ జిల్లా ఇన్చార్జి చంద్రకాంత్ ఆధ్వర్యంలో అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, ఉపాధ్యక్షులు సేవ్య నాయక్, కోశాధికారి, అవిటి రాజకుమార్, అసోసియేట్ అధ్యక్షులు అశోక్, రామకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ మాట్లాడుతూ సీపియస్ రద్దు కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా పోరాటం సాగిస్తున్నాము. రాజస్థాన్, ఝూరండ్, పంజాబ్, చత్తీస్గడ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణ జరిగింది. తెలంగాణ లో కూడా పాత పెన్షన్ జరిగేలా ప్రభుత్వం అడుగులు వేయాలని పిలిపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాఘవేందర్, రాష్ట్ర సాహిత్య సభ్యులు మురహరినాథ్, పిఆర్ టియు మండల ప్రధాన కార్యదర్శి దినేష్ సింగ్, యుటీ ఆఫ్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్, చరణ్, రాజ్ కుమార్, రాజు, మౌనిక, అనసూజ, మండల ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## పిఎసి చైర్మన్ అరికెపూడి పిలుపు



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 09 (జనంసాక్షి) :** రాష్ట్రంలో డైనమిక్ లీడర్ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగుతుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రస్తుత పాలనలో ఓట్లేసి గెలిపించిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ప్రజాపద్దల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి సోమవారం అను ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 59.06 లక్షల రూపాయల ఆర్థిక సహకారాన్ని 59 మంది లబ్ధిదారులకు కార్పొరేటర్ తో కలిసి అందజేశారు. ఈ క్రమంలో అరికెపూడి, కార్పోరేటర్ రాగం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజల మేనిఫెస్టో ఉద్దేశించి అరికపూడి గుర్తు చేస్తూ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చుతామని, ఇందులో భాగంగానే ప్రాధాన్యత ఆక్రమంలో ఒక్కొక్క సంక్షేమ పథకాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు తెలిసిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు తమను ప్రజా ప్రతినిధులుగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆశీర్వదించాలని, వారి రుణం తీర్చుకునే భాగ్యం మాకు దేవుడు కలిగించినందుకు రాష్ట్ర ప్రజలకు, దేవుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం సైతం పెద్ద ఎత్తున కృషిచేస్తూ ప్రత్యేక నిధులను విడుదల చేస్తుందని, ఇందులో భాగంగానే ఒకేసారి 59 మంది లబ్ధిదారులకు దాదాపుగా 60 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని అరికపూడి, రాగం వివరించారు. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, రఘునాథరెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్, చాంద్ పాషా, వెంకటేష్, రజనీకాంత్, తిరుపతి, జాకీర్, పవన్ గౌడ్, నరేందర్, బల్లా, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




## పాయినేర్ ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలి

**రాజేంద్రనగర్, డిసెంబర్9(జనంసాక్షి) :** మణికొండ మునిసిపల్ పరిధిలోని పాయినేర్ ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ కు కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ పరిధిలోని వాహనాలను అదుపులో పెట్టడానికి రహదారి స్పీడ్ బ్రేకర్ ల ఏర్పాటుతో పాటు, ఉద్యానవనానికి చుట్టూతా ఉన్నతమైన ప్రహరీ ఏర్పాటు చేయాలని, పందెం వాగు కలుషితం కావడం వలన దోమల బెడద ఎక్కువగా ఉన్నందువల్ల దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ అరీఫ్, కోశాధికారి ప్రసాద్, కుంబగళ్ళ ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, అహ్మద్, షమీం, ఆశక్ అలీ, కుమార్ పాల్గొన్నారు.

# పై ఆంకాలజీ అండ్ అంబర్ స్కిన్, హెయిర్ క్లినిక్ ప్రారంభం

## ఇది అడ్వాన్స్డ్ క్యాన్సర్, స్కిన్ కేర్ సెంటర్



**హైదరాబాద్, డిసెంబర్ 09 (జనంసాక్షి) :** అడ్వాన్స్డ్ క్యాన్సర్, స్కిన్ కేర్ కోసం ఏర్పాటు చేసిన 'పై ఆంకాలజీ అండ్ అంబర్ స్కిన్, హెయిర్ క్లినిక్'ను ఆధ్యాత్మిక గురువు ఆచార్య సత్యనారాయణ కొంపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానికులకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్, సౌందర్య కన్సల్టేషన్లు అందించనున్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ నిపుణులు డాక్టర్ భరత్ పటోడియా మాట్లాడుతూ ఈ కేంద్రం అధునాతన క్యాన్సర్ చికిత్స, ప్రీమియం సౌందర్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాదులో ఇది మూడో కేంద్రం అన్నారు. గచ్చిబౌలి, నల్లగండ్లలో రెండు కేంద్రాలు కలవన్నారు. ఈ రెండింటిని ఎయిగ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి గతంలో ప్రారంభించారని తెలిపారు. ఈ ఆంకాలజీ సెంటర్ రొమ్ము, ప్రోస్టేట్, నోటి క్యాన్సర్ స్క్రీనింగ్, ఇన్ఫ్యూషన్ చైర్స్, ప్రైవేట్ క్యాబిన్లు తదితర అధునాతన మౌలిక సదుపాయాలను కలిగి ఉందన్నారు. ఇవి రోగులకు ఎంతో సౌకర్యంగా ఉంటాయన్నారు. ఈ కేంద్రంలో అనుభవజ్ఞులైన క్యాన్సర్ వైద్యులు, సర్టిఫికెట్ పొందిన నర్సుల బృందం కలదన్నారు. క్లినిక్ క్యాన్సర్ రోగుల పూర్తి అవసరాలను తీర్చడానికి కీమోథెరపీ, సర్జరీ, రేడియేషన్ థెరపీ, పెయిన్ రిలీఫ్, న్యూట్రిషనల్ కౌన్సెలింగ్, సైకలాజికల్ సపోర్ట్తో సహా అధునాతన క్యాన్సర్ చికిత్సలు వంటి అనేక రకాల సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ శాలిని పటోడియా మాట్లాడుతూ అంబర్ క్లినిక్స్ వ్యక్తిగత సౌందర్య అవసరాలకు అనుగుణంగా ప్రీమియం, అధునాతన కాస్మెటిక్ డెర్మటాలజీ చికిత్సలను అందిస్తుందన్నారు. ఈ చికిత్సల్లో శస్త్రచికిత్స అవసరం లేకుండా ముఖ చికిత్స, ముడతల తగ్గింపు కోసం బోటాక్స్, ఫిల్లర్లు, కొవ్వును తగ్గించడానికి స్కల్ప్టింగ్ టెక్నాలజీలు, అధునాత న లేజర్ టెక్నాలజీతో పచ్చబొట్లు తొలగించడం, మృదుత్వాన్ని మెరుగు పరచడానికి వ్యక్తిగత చికిత్సలు, లేజర్ హెయిర్ రిమూవల్, హెయిర్ ట్రాన్స్ప్లాంటేషన్, పీఆర్పీ/జీఎఫ్సీ వంటి సేవలు ఉన్నాయని చెప్పారు. ప్రత్యేకమైన పరికరాలలో ట్రిపుల్ వేవ్లెంగ్త్ లేజర్, క్రయోలిపోలిసిస్, పెల్విక్ మసిల్ టోన్ టెక్నాలజీలు ఉన్నాయని తెలిపారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**మొయినాబాద్, (జనం సాక్షి):** మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా ఏఐసిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ వేడుకలు ఘనంగా నిర్వహించి కేకుల కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు రంగారెడ్డి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి భీం భరత్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య, రంగారెడ్డి జిల్లా సెక్రటరీ పుష్పమ్మ, ఎ బ్లాక్ అధ్యక్షురాలు అనితా సురేందర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షురాలు రమ్య రెడ్డి మొయినాబాద్ అధ్యక్షురాలు కావ్య హరిందర్ రెడ్డి శంకర్పల్లి అధ్యక్షురాలు నాగమణి నవాబాపేట్ అధ్యక్షురాలు ప్రభావతి శంకర్పల్లి మున్సిపల్ అధ్యక్షురాలు అమృత, వైస్ చైర్మన్ పుష్పమ్మ చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహిపాల్ యాదవ్ యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దయానంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, మొయినాబాద్ మండల ప్రెసిడెంట్ నిర్ధుల విష్ణ్వేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర్, షాబాద్ ప్రెసిడెంట్ సురేందర్, శంకర్పల్లి ప్రెసిడెంట్ బొల్లారం ప్రశాంత్ రెడ్డి, నవాబ్పేట్ ప్రెసిడెంట్ శేఖర్, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిరంజన్, నరేష్, మసూద్, సాయి, బుజంగం, అద్నాన్, నవీన్, సురేష్, రాకేష్, నర్సింలు మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి మరియు మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కచ్చి ఓవైస్ నియామకం

### సోషల్ మీడియాలో ప్రతిపక్ష నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండించాలి

### అబినందించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**తాండూరు (జనంసాక్షి) :** నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామా నికి చెందిన కచ్చి ఓవైస్‌ను నియమిస్తు న్నట్లుగా ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి క్యాంపు కార్యాల యం ద్వారా ఓ ప్రకటనలో తెలిపారు. అదే విధంగా నూతనంగా వెలువడిన యూత్ కాంగ్రెస్ ఫలితాల్లో విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ,మండల అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, సోషల్ మీడియాలో ప్రతిపక్ష నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ఖండించాలని యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి సూచించారు.

## కూకట్పల్లిలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిథులుగా హాజరైన మైనంపల్లి, కాల్వ సుజాత, హరి వర్ధన్ రెడ్డిలు




**కూకట్ పల్లి డిసెంబర్ 09(జనంసాక్షి):** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణు లు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించా రు. నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ మూసాపేట బోయిన్పల్లి డివిజన్ల లో స్థానిక నాయకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్వ సుజాత, మైనంపల్లి హన్మంతరావు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పరస్పరం అభినందనలు తెలియజేసుకు న్నారు. మూసాపేట్ లో నాయకులు సునీల్ యాదవ్ మరియు తూము వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తకాలు పెన్నులను రమేష్ చేతుల మీదుగా పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన వ్యక్తిగా సోనియా గాంధీ ప్రజల నిరాజనాలు అందుకుంటున్నారన్నారు. తెలంగాణ చరిత్రలో సోనియా గారికి ఓ ప్రత్యేక పేజీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శేరి సతీష్ రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

# 4వ వార్డు సమస్యలపై వినతి పత్రం



**రాజేంద్రనగర్, డిసెంబర్ 9(జనం సాక్షి)** మణికొండ మున్సిపల్ పరిధి లోని 4వ వార్డు యందు సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ కు చైర్మన్ కస్తూరి నరేందర్ లను కలిసి కౌన్సిలర్ వందన వినతి పత్రం అందజేశారు. సోమవారం కౌన్సిలర్ ఆద్వర్యంలో సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమస్యలను అధికార ,పాలక వర్గానికి వివరించారు. వార్డు పరిధిలో వరద నీటి ముంపుకు గురి అవుతున్న హుడా కాలనీ ఎంఐజి నివాస గృహ సముదాయంలో , వైఎస్ఆర్ చర్చ్ ఎదురుగా వరద నీరు, డ్రెయిన్ వాటర్ చాంబర్స్ నిర్మించాలని, పెండింగ్ లో ఉన్న డాక్టర్ అంబేద్కర్ పార్క్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణంకు నిధులు కేటాయించాలని, డాక్టర్ అబ్దుల్ కలాం పార్క్ అభివృద్ధి పనులు పునః ప్రారంభించాలని, కరూర్ వైశ్య బ్యాంక్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, మహాత్మా గాంధీ పార్కు అభివృద్ధికి అనుమతులు, నిధులు కేటాయించాలని, భాగ్య లక్ష్మి కాలనీలో సీసీ రోడ్డు వేయాలని, సర్దార్ పటేల్ పార్క్ ఓపెన్ జిమ్ మార్చాలని, జిమ్ పరికరాలకు మరమ్మతులు చేయించాలని, కోతులు కాలనీల్లో సంచరిస్తూ ప్రజల్ని గాయాల పాలు చేస్తున్నాయని, కోతుల బారి నుండి కాపాడాలని తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఈరన్న, ఉపాధ్యక్షులు వాహిద్ ఖాన్, కోశాధికారి వెంకటేశ్వర రావు, కార్యనిర్వహణ కార్యదర్శి పి. ఎస్. ఎన్. మూర్తి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ మణికొండ ప్రధాన కార్యదర్శి తిప్పరాజు రమేష్ బాబు, భాగ్యలక్ష్మి కాలనీ అధ్యక్షులు రాజలింగం, ప్రధాన కార్యదర్శి రామ్ చందర్, కోశాధికారి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

- **బహిరంగ సభకు హాజరైన మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 (జనం సాక్షి) :** మేడ్చల్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సోమవారం సాయంత్రం బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె పీ వివేకానంద, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , మాజీ మంత్రులు జగదీశ్వర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహా రూపాన్ని మార్చడాన్ని ఆయన తప్పుపట్టారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను వక్రీకరించి కేసీఆర్ పాత్రను లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ లేకపోవడం ఇక్కడి ప్రజల మనోభావాలను దెబ్బతీసినట్లేనని అభిప్రాయపడ్డారు. చరిత్రలో ఎక్కడ తల్లిని మార్చినవారు ఉండరని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడం మానుకోవాలి

- **రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు**



**మహేశ్వరం. డిసెంబర్ 9 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఒక సంవ త్సరం అయ్యి అంగరంగ వైభవంగా సంబరా లు జరుపుకుంటుంటే కళ్ళ మంటతో భారత రాష్ట్ర సమితి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చెయ్యడం మానుకోవాలని రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు. సోమవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహంపై అనవసర రాద్ధాంతం తగదని 10 సంవత్సరాలుగా పరిపాలించి తెలంగాణను దోచుకుని తిన్న భారత రాష్ట్ర సమితి నాయకులు తెలంగాణ పరిపాలన కేంద్రం సచివాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన తెలంగాణను ప్రతిబింబించేటట్లు "తల్లి" విగ్రహాన్ని ప్రతిష్టిస్తుంటే ఓర్వలేక పోతున్నారని విమర్శిం చారు. పది సంవత్సరాలలో భారత రాష్ట్ర సమితి చేయలేని ది ఒక్క సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారంలోకి వచ్చే సంవత్సరంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించా మని ఇక రెండవ సంవత్సరంలో అభివృద్ధిలో వేగం పెంచుతామనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. అధికారం కోల్పోవడంతో భారత రాష్ట్ర సమితి నాయకులకు దిక్కుతో పని స్థితిలో ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని లా అండ్ ఆర్డర్ దెబ్బ తినేలా రెచ్చగొట్టే విధంగా భారత రాష్ట్ర సమితి నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నాడు బెడ్ రూమ్ తలుపులు బద్దలు కొట్టి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి రేవంత్ రెడ్డిని అరెస్టు చేయలేదా? అని ప్రశ్నించారు. భారత రాష్ట్ర సమితి నాయకుల దొంగ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు.

**మల్కాజిగిరి,డిసెంబర్9(జనంసాక్షి) :** సీసీ రోడ్డు ధ్వంసం అయిందని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించిన ఆయన అధికారులతో చర్చించి సిసి రోడ్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ. వినాయక్ నగర్ డివిజన్, వినాయక్ నగర్ లోని వీధి నంబర్ 24 లో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు సోమవారం పనులు ప్రారంభించారు. దీంతో కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తులసి సురేష్, డివిజన్ కార్యదర్శి బాలకృష్ణ గుప్త, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ జన్మదినం వేడుకలు



**బషీరాబాద్, డిసెంబర్ 09 (జనం సాక్షి)** బషీరాబాద్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్ ఆధ్వర్యంలో భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేకు కట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్,పవన్ ఠాగూర్,సిద్ధార్థ, నరేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# తల్లి పిల్లల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం : సీడీపీఓ శారద

**శామీర్ పేట్ ( జనంసాక్షి )** ప్రజాపాలన సంబరాల్లో భాగంగా శామీర్ పేట్‌లోని 3వ అంగనవాడి సెంటర్లో సంబరాలలో బాగంగా విలెజ్, హెల్త్, శానిటేషన్, న్యూట్రిషన్, డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్స్ సిడిపిఓ శారధ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే సేవలు వినియోగించు కోవా లని తెలిపారు. పౌష్టికాహారం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ నాగమణి, పి హెచ్ ఎన్ విజయ కుమారి, అంగన్వాడి టీచర్లు నిర్మాల, శకుంతల, రమాదేవి . పావని, భవాని, ఆషాలు, గర్భిణీలు, బాలింతలు , తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు. 6 నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు.



# క్రికెట్ జట్టుకు స్పోర్ట్స్ షూస్ పంపిణీ

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 (జనం సాక్షి) :** సూర్మి క్రికెట్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటున్న క్రికెట్ జట్టుకు కొత్తోలు శ్రావణ్ కుమార్ సోమవారం తన కార్యాలయంలో స్పోర్ట్స్ షూ లు పంపిణీ చేశారు. అనంతరం శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం క్రీడాకారులకు ప్రోత్సాహం కలిగించాలని ఉద్దేశంతో తన వంతు సహాయంగా స్పోర్ట్స్ షూలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టీం సభ్యులు, గాజులరామారం సిక్కుల బస్తి నాయకులు కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు



**రాజేంద్రనగర్, డిసెంబర్9 (జనం సాక్షి):** సైబరాబాద్‌లోని అత్తాపూర్ పీఎస్ పరిధిలోని రామ్ భాగ్ ఏరియాలో నవంబర్ 7న వివాహిత హత్యకు కారణమైన నిందితుని అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. సైబరాబాద్‌లోని అత్తాపూర్ పీఎస్ సీఆర్ నెం.1571/2019 యూ/ఎస్ 302, 201 ఐపీసీలో కేసు నమోదు చేశారు. తేదీ 9.12.2024 సోమవారం 4వ ఎల్బీనగర్ నగర్‌కు చెందిన న్యాయమూర్తి జె. కవిత ట్రయల్ నిర్వహించి, జీవిత ఖైదు రూ. 3000 ల జరిమానాతో తీర్పును ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన నిందితుడు శ్రీకాంత్ కంద్గులే(30) శిక్షపడింది. ఉన్నతాధికారులు సంబంధిత పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి.వెంకటేశ్వర్లు ప్రసాద్, ఐఓజి సురేష్‌లను, అత్తాపూర్ ఇన్స్పెక్టర్‌ను కోర్టు డ్యూటీ అధికారులను అభినందించారు.

## అక్రమ భూ సేకరణకు పాల్పడుతున్న నిందితులు రిమాండ్‌కు తరలింపు



**రాజేంద్రనగర్,డిసెంబర్9(జనంసాక్షి)** అక్రమంగా భూసేకరణ, కూచివేతలకు పాల్పడిన నిందితులను నార్సింగ్ పోలీసులు మంగళవారం సాయంత్రం అరెస్టు చేశారు. నార్సింగ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గండిపేట మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్, గంధం గుడా వద్ద ఏపీడి ఫంక్షన్ హాల్, అద్దెదారులను, వాచ్ మెన్ కుటుంబాన్ని బెదిరింపులకు పాల్పడుతూ ఫంక్షన్ హాల్ కూల్చివేయటం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందుకు అదే ప్రాంతానికి చెందిన నల్లగొప్పుల హరీష్ గౌడ్, కాండు రాంప్రసాద్ లను పోలీసులు అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. భూ సేకరణ లో మిగితా వారిపై నార్సింగి పోలీసులు విచారణ చేపడుతున్నారు.

# బ్రహ్మోత్సవాల్లో పల్లకి సేవకు భక్తుల భారీ హాజరు



**అల్వాల్ డిసెంబర్ 9(జనం సాక్షి):** టెంపుల్ అల్వాల్ లో శ్రీ వేంకటేశ్వర ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా పల్లకి సేవను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వీరేశం మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, భక్తుల నుంచి ఉత్సవాలకు విశేష స్పందన వస్తున్నదని తెలిపారు. మంగళవారం స్వామి వారి కల్యాణం ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య కల్యాణాన్ని తిలకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి, సామాజిక సేవకులు శివరామకృష్ణ, వెంకటరామిరెడ్డి, రాము, మాణిక్య రెడ్డి, అర్చకులు రఘు పంతులు, రమణ పంతులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి



**బషీరాబాద్, డిసెంబర్ 09 (జనం సాక్షి) :** బషీరాబాద్ మండల పరిధిలో ఎక్మాయి గ్రామంలో సోమవారం రోజున ఆర్బిఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి యువతీ, యువకుల కోసం ఉచిత శిక్షణ కంప్యూటర్, కుట్టుమిషన్లను ప్రారంభించారు. ఈ సందర్భంలో ఆర్బిఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువతీ,యువకులు స్వయం ఉపాధితో ఎదగాలని,ప్రస్తుత సమాజంలో కంప్యూటర్ ను నేర్చుకోవడం ద్వారా ప్రైవేటు సంస్థలలో ఉపాధి పొందవచ్చు,మహిళలు కుట్టు మిషన్ ద్వారా ఆర్థిక పరంగా ఎదగవచ్చని,ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన మణిరత్నం,సతీష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్,మాజీ మండల అధ్యక్షులు శంకరప్పా, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్,రమేష్ దాదా, గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఆర్ నివాసంలో ఆత్మీయ భేటీ.. రాజకీయ అంశాలపై చర్చ



**తాండూరు డిసెంబర్ 9(జనంసాక్షి)** నియోజక వర్గ కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి నివాసంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డేవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ మరియు శేర్ లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కీలక నేత రఘునాథ్ యాదవ్ తో మర్యాద పూర్వకంగా కలిసి రాజకీయ అంశాలు మరియు పలు అభివృద్ధి అంశాలపై దీర్ఘ కాలిక చర్చలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ సీఈఓ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వివరించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్నారు

**ఎస్కే.గుల్షన్, ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు**

**కొడంగల్ ,డిసెంబర్ 09(జనం సాక్షి):**



కొడంగల్ పట్టణంలోని తాండూర్ రోడ్డులో శిథిలవస్థలో ఉన్న షాదీ ఖానాను నూతనంగా నిర్మించాలంటూ ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు ధర్నాలు, నిరసనలు తెలిపి అధికారులకు,ప్రజా ప్రతినిధులకు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఎస్కే.గుల్షన్, ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలను చిన్న చూపు చూడటం సరైంది కాదు అన్నారు. ఇటీవలే కడా అధికారి షాదీ ఖానాను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. అయినా ఇప్పటి వరకు ప్రభుత్వం షాదీ ఖానా గురించి పట్టించుకోకపోవడం లేదు అని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మైనారిటీ లను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నాయి. అధికార పార్టీ లో కొనసాగుతున్న మైనారిటీ నాయకులు మైనారిటీల సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లక పోవడం విడ్డురం అన్నారు. ఇప్పటికైనా నూతన షాదీ ఖానా నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్**

**శామీర్ పేట్ ( జనంసాక్షి ):**



గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చెయ్యడమే ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. సోమవారం అద్రాసు పల్లిలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ నాయకులతో కలిసి శంఖు స్థాపన చేశారు . ఈ సందర్బంగా చైర్మన్ నర్సింలు యాదవ్ మాట్లాడుతూ..మూడు చింతలపల్లి మండలానికి కోటి రూపాయలు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి పది లక్షల రూపాయలు రోడ్లు , డ్రైనేజీ ,ప్రజా అవసరా లకు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు నర్సింహ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్, మండల వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి హనుమంత్ రెడ్డి, యాదగిరి, జేర్రిపోతు నర్సింహులు, వేణు గోపాల్ రావు, యాదిరెడ్డి, రాజేంద్ర ప్రసాద్, రామిడి శశిధర్ రెడ్డి, దమోదర్ రెడ్డి, మదన్ మొహన్ రెడ్డి, ముత్యం రెడ్డి, కొండ నర్సింహ, శ్రీనివాస్ రెడ్డి, యంజల్ శ్రీనివాస్, యూసుఫ్, నవిన్ చారి, శెకర్ రెడ్డి, మల్లెష్ యాదవ్, కిసరి బాను చందర్ తదితరులు పాల్గొన్నారు.



# సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**అల్వాల్ డిసెంబర్ 9(జనం సాక్షి):**

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు అల్వాల్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ హాజరయ్యారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం ఎస్ఎఫ్ఐ ఆందోళన




**అబ్దుల్లాపూర్మెట్, (జనం సాక్షి):** అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం విజయవాడ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నా ₹8,792 కోట్ల విడుదల చేయాల్సి ఉన్న ఇప్పటివరకు విడుదల చేయలేదని విమర్శించారు. వెంటనే స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని జాతీయ రహదారిని దిగ్బంధం చేసినట్లు చెప్పారు. స్పందన లేకుంటే అసెంబ్లీ ముట్టడికి సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రణయ్, రోహిత్, మహేష్, నితిన్, చితేష్ పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**చంపాపేట్, డిసెంబర్ 9 (జనం సాక్షి)** ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ అహ్మద్ సర్వర్ అన్నారు. సోమవారం రాచకొండ ట్రాఫిక్ సిపి ఎల్బీనగర్ ఏసిపి ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ వాహనదారుల డ్రైవర్లకు ' రోడ్డు ప్రమాదాలు.. నివారణ' కారు బ్లా ఫిలిం స్థానిక సిబ్బందితో కలిసి తీసేశారు. సిఐ మాట్లాడుతూ.. ఎక్కువగా యువత ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానా, మూడు నెలల జైలు శిక్ష విధిస్తారని పేర్కొన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వెనుక వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాల న్నారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే ఆరు నెలల వరకు జైలుశిక్ష లేదా రూ.1000 జరిమానా.. రెండూ విధించవచ్చని తెలిపారు. కార్యక్ర మంలో ట్రాఫిక్ ఎస్సైలు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి





**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 09 (జనంసాక్షి):**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (52) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,జిల్లా ప్రణాళిక అధికారి పి.సౌమ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, సూపరింటెం డెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.